# పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు



**ఆసిఫాబాద్ నవంబర్ 14 ఉదయం ప్రతినిధి** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో శ్రీ వైష్ణవి మాత జిన్నింగ్ మిల్లు వద్ద కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లను అధికారికంగా ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.8110 మద్దతు ధర ఇస్తోందని, రైతులందరూ సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తిని అమ్మకానికి పెట్టాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన కపాస్ కిసాన్ మొబైల్ యాప్ ను ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ వెంగళ్ రెడ్డి, , డీఎంఓ అష్రఫ్, ఏవో ప్రేమలత, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు బండి రాజేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, మాజీ ఎంపిటిసి దుర్గం మోతిరాం, చిలువేరు ప్రవీణ్, తిరుపతి గౌడ్, మధుకర్, భూమయ్య, మహేష్, శ్రీను, మోరేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

## సెయింట్ తెరిసా పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..



**బెల్లంపల్లి, నవంబర్14 (ఉదయం ప్రతినిధి)** బాలలు భావి భారతావని స్వప్నాలని సెయింట్ తెరిసా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోనీ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సమాజంలోని చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్‌కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జోసఫ్, స్టాఫ్ సెక్రటరీ సిస్టర్ రిన్సీ, సిస్టర్ లిజి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద



**రాయపర్తి నవంబర్ 14 (ఉదయం ప్రతినిధి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో పాటు పేర్కవేడు రాగన్న గూడెం గ్రామాలలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, ఇన్చార్జి డిఆర్డిఏ పిడి రాంరెడ్డి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సందర్శించి రైతులకుఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కొనుగోలు చేసే నిర్వాహకులకు పలు సూచన చేశారు. రైతులకు మద్దతు ధరను పొందాలంటే దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని వారు అన్నారు. వీరి వెంట మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ ఏపీఎం రవీందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొయ్యడ చంద్రమోహన్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**హనుమకొండ, నవంబర్ 14 (ఉదయం జిల్లా ప్రతినిధి) :** లేట్ బోగవెల్లి రాజేశ్వర్ రావు ట్రస్ట్, రెడ్ క్రాస్ సొసైటీ బాలల సంరక్షణ కేంద్రం టీచర్స్ కాలనీలో శుక్రవారం రోజున బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు మరియు సుబేదారి యస్ ఐ పాల్గొని నెహ్రూ చిత్రపటాన్ని పూలమా వేసి పిల్లలతో కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించి బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని అని అన్నారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి : బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు: ఈ.వి. శ్రీనివాస్ రావు, సుబేదారి యస్. ఐ :మహేందర్ రెడ్డి, డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం. మౌనిక మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**లక్ష్మీ ఆంజనేయ ఫంక్షన్ హాల్ ఓనర్ ఆంజనేయులు**



**ఖానాపురం, నవంబర్ 14 (ఉదయం ప్రతినిధి):** మండలంలోని ధర్మరావుపేట గ్రామ హై స్కూల్‌లోని పదవ తరగతి విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా లక్ష్మి ఆంజనేయ ఫంక్షన్ హాల్ యజమాని మాజీ పంచాయతీ కార్యదర్శి జంపుల ఆంజనేయులు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పిలు. విద్యార్థులు, గ్రామస్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు..

### మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి




**రామకృష్ణాపూర్,నవంబర్ 14 (ఉదయం ప్రతినిధి)** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దెరాగడి ప్రాంతంలో గల జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అవసరమైన ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నామని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజు, ఆర్.అండ్.బి, డి.ఈ.ఈ అధికారులు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లతో కలిసి స్థానిక శ్రీనివాస గార్డెన్ సమీపం నుండి బొక్కలగుట్ట క్రాస్ రోడ్ వరకు ఉన్న రహదారిపై వాహనాల వేగాన్ని తగ్గించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు, లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు, స్పష్టమైన సూచక బోర్డ్ లుఏర్పాటు చేసేందుకు అట్టి ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. గతంలో ఎక్కడైతే ఎక్కువగా ప్రమాదాలు జరిగాయో గుర్తించి అట్టి ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి వాహన ప్రమాదాలు జరగకుండా చొరవ తీసుకుంటామని అన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్




**ఆసిఫాబాద్ నవంబర్ 14 (ఉదయం ప్రతినిధి)** జిల్లా లోని అంతర్రాష్ట్ర సరిహద్దులో గల వాంకిడి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీ లో భాగంగా జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ , ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ తో కలిసి తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు,5 ఎస్ అమలు తీరు రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్ హెచ్ ఓ మహేందర్ ను పలు అంశాల పై ప్రశ్నించి, పెండింగ్లో ఉన్న కేసులపై సమీక్షా చేసి,పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేందుకు అవసమైన సూచనలు చేసారు. కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించే విధంగా విధులు నిర్వర్థించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి, విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసే వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. బ్లూ కొల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించాలని సూచించారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు గంజాయి వలన కలుగు అనర్ధాలు,మహిళ చట్టాలు, సైబర్ నేరాలు, మొదలగు వాటిపై అవగాహన కల్పించాలన్నారు. మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనను అరికట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు, వ్యాపారస్థులకు సీసీ కెమెరాల ఉపయోగం, నేర నియాత్రణలో సీసీ కెమెరాల ప్రముఖ్యాత గురించి అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి మరియు నూతన చట్టాలపై అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి వాటి కట్టడి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి నేర నివారణలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ ఎఎస్పీ తో కలిసి మొక్కలు నాటారు. ఎస్పీ వెంట ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ , వాంకిడి సీఐ సత్యనారాయణ లు ఉన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఘన విజయం ..



**వర్ధన్నపేట నవంబర్ 14 (ఉదయం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో నవీన్ యాదవ్ కాంగ్రెస్ ఘనవిజయం సాధించగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో పెద్ద ఎత్తున సంబరాలు మిఠాయిలు తినిపించుకుంటూ నృత్యాలు చేస్తూ సంబరాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం , టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్ , వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించారని అన్నారు.దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చింది. ఈరోజు కైనా ప్రజలు న్యాయం వైపు ఉన్నారని చెప్పారు ,తన కార్య దక్షత ప్రావీణ్యాలతో తన దైన శైలిలో ఎన్నికల్లో కీలక పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ నీ,గెలుపు దిశగా ప్రయాణం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యత ను,నెరవేర్చి నవీన్ యాదవ్ విజయం నాకు కృషి చేసిన వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజక వర్గం పక్షాన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐనవోలు టెంపుల్ డైరెక్టర్లు గుంటి కుమారస్వామి, నూనావత్ భీమా నాయక్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్ గౌడ్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, కత్రియా ల సీనియర్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి,ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్ర ప్రసాద్,గడ్డం సమ్మయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎర్ర శ్రీకాంత్, తుమ్మల కుమారస్వామి,దమ్మన్నపేట నుండి దుబ్బ యాకయ్య,ఐత సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి టిడబ్ల్యూజెఎఫ్ ఆర్థిక చేయుత




**హనుమకొండ, నవంబర్ 14 (ఉదయం జిల్లా ప్రతినిధి)** పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్టు సూదమల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా టి డబ్ల్యూ జె ఎఫ్ పరకాల నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో, జర్నలిస్టు మిత్రులు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి యు డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిజాన్ని వృత్తిగా చేసుకొన్న జర్నలిస్టులకు వృత్తిపరంగా గాని, ప్రభుత్వ పరంగా గాని ఎలాంటి ఆర్థిక భరోసా లభించడం లేదన్నారు. జర్నలిస్టు సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే జర్నలిస్టులమలు దుర్భేది జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు. శ్రీనివాస లాంటి అనేక మంది జర్నలిస్టు కుటుంబాలు వారి అనంతరం ఆర్థిక భరోసా లభించకపోవడంతో పేదరికంలో మగ్గుతున్నాయి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు సంక్షేమం కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీనివాస్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టివి రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, టిడబ్ల్యూజే అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు గూడెలి నాగేంద్ర, డివిజన్ కార్యదర్శి కోకిల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కొల్లూరి చందు, ఉపాధ్యక్షులు ఏకు రవికుమార్, సహాయ కార్యదర్శి దొమ్మటి అంబేద్కర్,బొల్లెపెల్లి రాజు ,చుక్క సతీష్ ,ఐలి విజయ్,సిలివేరు రాజు,సిలువేరు మనోహర్, కోడెపాక దేవేందర్,ఓదెల శివకుమార్,జి.రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లకు నష్టపరిహారం ఇప్పించండి.. -శాంతినగర్ కాలనీవాసులు



**రామకృష్ణాపూర్, నవంబర్ 14 (ఉదయం ప్రతినిధి)** మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఆర్కే ఫోర్ గడ్డ శాంతినగర్ కాలనీ సమీపంలో రామకృష్ణాపూర్ ఉపరితల గని రెండో దఫ పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో డిసెంబర్ 3 రోజున ప్రజాభిప్రాయ సేకరణ ఉన్న సందర్భంగా శాంతినగర్ కాలనీవాసులు తమ అభిప్రాయాలను ముందస్తుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లకు కాలనీవాసుల అందరి సంతకాలు సేకరించి వినతి పత్రాలు అందించారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడారు. మొదటి దఫా పనులు జరిగిన సందర్భంగా బాంబు బ్లాస్టింగ్ లతో కాలనీలలోని ఇల్లుల గోడలు పగిలిపోయాయని, దుమ్ముకు ప్రజలంతా అనారోగ్య బారిన పడ్డారని తెలిపారు. మళ్లీ రెండో దఫా పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కాలనీ వాసులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ప్రస్తుతం ఉన్న ఇండ్లకు నష్టపరిహారం కేటాయిస్తే కాలనీ నుండి వెళ్లిపోతామని కలెక్టర్, ఆర్డిఓ ,మున్సిపల్ కమిషనర్, జిఎం లకు వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు.

# మధుమేహంపై అవగాహనతో ఆరోగ్యవంతమైన సమాజం లక్ష్యం



**పెద్దపల్లి జిల్లా: నవంబర్ 14 (ఉదయం) ప్రతినిధి:** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాగినేడు మరియు రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. వాణిశ్రీ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలకు మధుమేహం కలిగే కారణాలు, లక్షణాలు, నివారణ పద్ధతులు, సరైన చికిత్స గురించి సమ గ్రంగా వివరించారు. డాక్టర్ బి. వాణిశ్రీ మాట్లాడుతూ, మధుమేహం కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి వ్యక్తి తన ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని తెలిపారు.“ఆరోగ్యకరమైన రేపటి కోసం ు కలిసికట్టుగా అవగాహనతో, కార్యాచరణతో మధుమేహాన్ని జయించుదాం” అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు.ఆమె ఇంకా మాట్లాడుతూ, నియమిత జీవనశైలి, సరిఅయిన ఆహారపు అలవాట్లు, నిత్యవ్యాయామం, ఒత్తిడి నియంత్రణ, మద్యం-పొగాకు అలవాట్లను పూర్తిగా మానుకోవడం, అలాగే కాలానుగుణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి అంశాలు మధుమేహాన్ని నియంత్రించడంలో కీలకమని వివరించారు. కుటుంబస్థాయిలో తీసుకునే చిన్న ఆరోగ్య నిర్ణయాలు పెద్ద ప్రయోజనాలు కలిగిస్తాయని అన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మధుమేహ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని, మధుమేహం నిర్ధారణ అయిన వారికి అవసరమైన మందులు కూడా ప్రభుత్వం ఉచి తంగానే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాలను వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, వైద్య అధికారి లక్ష్మీ భవానీ, రాగినేడు వైద్య అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, రాఘవపూర్ వైద్య అధికారి డాక్టర్ మమత, జిల్లా మానవ శారీరక వ్యాధుల సమన్వయకర్త టి. రాజేశం, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్న జిల్లా పోలీసులు




**ఆసిఫాబాద్ నవంబర్ 14 (ఉదయం ప్రతినిధి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆసిఫాబాద్ మండలంలోని బోంధగూడ, రౌతాసంకేపల్లి గ్రామానికి చెందిన లవుడ్య ప్రహల్లాద్ ఇంటిపై దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 4,800/- నగదు, 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసి ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలను భంగపరిచే జూద కార్యకలా పాలపై ఇలాంటి ఆకస్మిక దాడులు కొనసాగుతా యని, ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలా పాలు గమనించినా వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ టాస్క్ లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఎస్.ఐ కె.రాజు, టాస్క్ ఫోర్స్ బృందం మహమ్మద్, విజయ్, రమేష్, సంజీవ్, దేవేందర్, శేఖర్లు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి..కలెక్టర్



**సూర్యాపేట నవంబర్ 14(ఉదయం)** సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి డ్రగ్స్ నార్కోటిక్స్ పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు.ప్రతీ పాఠశాల కళాశాలలో విద్యార్థులు డ్రగ్స్ మత్తు పదార్థాలవల్ల జీవితాలు ఎలా నాశనం అవుతాయో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. మెడికల్ షాప్ లలో డ్రగ్స్ అధికారులు తనిఖీలు చేపట్టాలని, ఎక్సైజ్ అధికారులు నాటుసార,కల్తీ మద్యం నిర్మూలించాలని విద్యాశాఖ ఇంటర్మీడియట్ విద్యాశాఖ రెవిన్యూ, పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖ లు సమన్వయంతో పాఠశాలలు రెసిడెన్షియల్ స్కూల్ కాలేజ్ లలో యాంటీ డ్రగ్స్ పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఎఫ్ వో సతీష్ కుమార్, డి ఆర్ డి ఏ పి డి వివి అప్పారావు,డి ఎస్పీ ప్రసన్నకుమార్,డి ఈ ఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపుపై సంబరాలు చేసుకున్న వేంసూరు మండల నాయకులు



**సత్తుపల్లి నవంబర్ 14 (ఉదయం ప్రతినిధి)** జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నవీన్ యాదవ్ పోటీ చేసి గెలుపొందిన సందర్భంగా వేంసూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏం డి ఫైజుద్దీన్ మాజీ జెడ్పిటిసి బొమ్మనుబోయిన వెంకటేశ్వరరావు పుచ్చకాయల సత్యనారాయణ జట్టి రామారావు కే నాగేశ్వరావు ఎన్ నాగరాజు వాసం రాములు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ డబ్ల్యు ఓ లతో సమావేశం నిర్వహించిన ఇంచార్జ్ ఏ ఎస్ సి డి ఓ వీరయ్య



**సత్తుపల్లి నవంబర్ 14 (ఉదయం ప్రతినిధి)** సత్తుపల్లిలో ఇంచార్జ్ ఏ ఎస్ సి డి ఓ వీరయ్య డివిజన్లో ఉన్న హెచ్ డబ్ల్యు ఓ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ఉన్న హాస్టల్లలో పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, విద్యార్థుల చదువుల పట్ల పెద్ద తీసుకోవాలని తదితరు అంశాలపై సూచన చేశారు . కార్యక్రమంలో ఎం రమేష్, సిహెచ్ కృష్ణ టి నాగరాజు సిహెచ్ నాగేశ్వరరావు డి వెంకటేశ్వరరావు కె రామకృష్ణ సిహెచ్ హనుమంతరావు జే వేణు ఎస్ కే దారుగాబి కే సుశీల వై తిరపతమ్మ కే సుజాత సిహెచ్ రామ నరేష్ ఎం వీరయ్య కే ఉపేంద్రమ్మ సీనియర్ అసిస్టెంట్ ప్రీతి సిబ్బంది పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో ఒకే పత్రిక విలేకరుల డమ్మీ కమిటీ..

**జగిత్యాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పేరుతో జగిత్యాల జిల్లాలో ఒకే పత్రిక సంస్థ విలేకరులు అని చెప్పుకొని తిరుగుతున్న కొంత మంది వ్యక్తులు తాము అధ్యక్షులు కార్యదర్శులమని తప్పుడు ప్రచారం చేస్తూ సంఘ నిర్మాణానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది సంఘ ఐక్యతకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తున్న వారిపై రాష్ట్ర కమిటీ ఇప్పటికే చర్యలు తీసుకుని సస్పెన్షన్లు విధించిన విషయం తెలిసినదే ఇలాంటి చర్యలను టీడబ్ల్యూజేఎఫ్ ఇకపై సహించదని జిల్లాలో అన్ని పత్రికలలో పని చేస్తున్న విలేకరులతో ఏర్పడిన కమిటీ స్పష్టం చేసింది జగిత్యాల జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్రావు లు బసవ పున్నయ్య పని చేసే ఒకే సంస్థ విలేకరుల పేరుతో చేస్తున్న తప్పుడు ప్రచారాలను కార్యక్రమాలను వివరించారు టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో చాటుమాటున కొంత మంది బసవ పున్నయ్య పని చేసే సంస్థ విలేకరుల పేరుతో వేసుకున్న డమ్మీ కమిటీలను ప్రచారం చేస్తూ తమను తాము జిల్లా అధ్యక్షులు కార్యదర్శులుగా చూపించుకుంటున్నారు ఇది సంఘ బైలాస్ కు విరుద్ధమైన చర్య వారికి సభ్యత్వం లేదు కాబట్టి వారు సంఘంలో ఏ పదవికీ ఏ కమిటీకి అర్హులు కారని స్పష్టం చేశారు సంఘ నియమావళి ప్రకారం మాత్రమే చెల్లుబాటు అయ్యే కమిటీ కొనసాగుతుందని తెలిపారు టీడబ్ల్యూజేఎఫ్ పేరును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సంఘ కార్యకలాపాలను అపహాస్యం చేయడం అసహ్యకరమైన చర్య అని తెలిపారు ఇలాంటి తప్పుడు ప్రచారాలకు సభ్యులు లోబడవద్దని విజ్ఞప్తి చేశారు.

### రాష్ట్ర కమిటీ కఠిన నిర్ణయం.. యూనియన్ విద్రోహి బసవ పున్నయ్య టీం సస్పెన్షన్...

సంఘ ఐక్యతకు భంగం కలిగించే చర్యల నేపథ్యంలో రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శి పేరుతో కుట్ర రాజకీయాలు చేస్తున్న బసవ పున్నయ్య ను సస్పెండ్ చేసిన విషయం తెలిసినదే బసవ పున్నయ్య ఒక వర్గాన్ని ఏర్పరచుకుని సంఘం విభజనకు పాల్పడినందున అతనిని టీడబ్ల్యూజేఎఫ్ నుండి బహిష్కరించామని వివరించారు అతను ఏర్పాటు చేసిన అనధికార కమిటీని రాష్ట్ర కమిటీ చెల్లనిదిగా ప్రకటించినట్లు కూడా జిల్లా నాయకులు తెలిపారు జగిత్యాల జిల్లా కమిటీగా తప్పుడు ప్రచారం చేస్తున్న బెజ్జంకి కరుణాకర్ రావు సామ జీవన్ రెడ్డి ఆతిక్ లకు టీడబ్ల్యూజేఎఫ్లో ఎలాంటి సభ్యత్వం లేదని తెలిపారు వీరిని సంఘం గుర్తించదని సంఘ ఐక్యతకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నందున వీరిని గతంలోనే బహిష్కరించినట్లు జిల్లా కమిటీ స్పష్టం చేసింది.

### చట్టపరమైన హెచ్చరిక ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి

మా అనుమతి లేకుండా టీడబ్ల్యూజేఎఫ్ పేరును వాడితే అది చట్టపరమైన నేరం అవుతుంది సంఘ ఐక్యతకు భంగం కలిగించే ప్రయత్నాలు మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని టిడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇమ్రాన్ రవీందర్రావులు హెచ్చరించారు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు గుర్తింపు లేని వ్యక్తులతో ఎలాంటి అధికారిక లేదా అనధికార సంబంధాలు పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు జగిత్యాల జిల్లాలో చెల్లు బాటు అయ్యే ఏకైక కమిటీ మా ఆధ్వర్యంలోనే కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నల్లాల జైపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంజీవరాజు ఆర్ శ్రీనివాస్ బలిజ రాజిరెడ్డి (నేటి ఉదయం) దశరథం (మన తెలంగాణ) ముబీన్ (ఆంధ్రప్రభ) జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరునగర్ శ్రీనివాస్ (జ్యోతి) టిడబ్ల్యుఎఫ్ జిల్లా కమిటీ నాయకులు కాసం శ్రీనివాస్ రెడ్డి (ప్రజా క్రాంతి) ఉత్తం మహేష్ (సూర్య) అనంతుల కాంతారావు (తెలంగాణ శక్తి) బాస మహేష్ పటేల్ (జనం పవర్) రాగం రమేష్ వీర్ల కిషన్ రావు (నేటి కేసరి) చింత గంగాధర్ (మెట్రో ఈవినింగ్) ఎం శ్రీనివాసరావు(ద ఫ్రీడమ్ ప్రెస్ ఇంగ్లీష్ డైలీ) ఆముద లింగారెడ్డి (పృధ్వి డైలీ) పిప్పరి శ్రీనివాస్ (మనం) మాకు రాజలింగం (జనం సాక్షి) ముల్క రాజేశం (న్యూస్ పవర్) కొప్పుల శ్రీధర్ (క్రైమ్ న్యూస్) వేముల కృష్ణ (క్రైమ్ న్యూస్) భూమి వేణుమాధవ్ (ప్రజా సాక్షి) కడలి మోహన్రావు (తెలంగాణ వాణి) చందన్ కుమార్ (న్యూస్ 9) ఎం గంగాధర్ (తెలుగు ప్రభ) ప్రవీణ్ ( మెట్రో) తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు...



**కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)** ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కథలాపూర్ మండల కేంద్రంలో గెలుపు సంబరాలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఇట్టి గెలుపు సంబరాలను ఉద్దేశించి మండల కాంగ్రెస్ నాయకులు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ రాష్ట్ర పిసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య లు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ప్రత్యర్థులైన బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులపై 24 వేల ఓట్ల పైచిలుకు మెజారిటీతో గెలుపొందడం కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలలోకి ఏ విధంగా వెళ్లాయో తెలిపేందుకు ప్రత్యేక నిదర్శనమని గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని కూడా లెక్కచేయకుండా సామాన్య ప్రజల అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగా కొత్త రేషన్ కార్డుల పంపకంతో పాటు సన్న బియ్యం పంపిణీ ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి 10 లక్షల పెంపు ఇందిరమ్మ గృహాలు సన్నపు వడ్ల బోనస్ రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు పరుస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు ఈ గెలుపు ఒక చక్కటి ఉదాహరణ అలాగే ప్రతిపక్షాలు ఎలక్షన్ కు ముందు ఎన్నో దొంగ సర్వేలు నిర్వహించి గెలుపు తమదేనని శునకానందం పొందాయి కానీ ప్రజలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ని గెలిపించడంతో ప్రత్యర్థులకు ఇది ఒక చెంపపెట్టు లాగా మారిందని ఇకనైనా ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా చేసుకొని ప్రతిపక్షం వారు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను దొంగ సర్వేలను మానుకొని ప్రజా శ్రేయస్సుకై తమ ప్రతిపక్ష హోదాను సక్రమంగా నిర్వహిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా హితవు పలికారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య తోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి సీనియర్ నాయకుడు వెలిచల సత్యనారాయణ బైరా దేవ్ యాదవ్ డైరెక్టర్లు ఆకుల శంకర్ జవాజి చౌదర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ లింగారావు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు..



**సిద్దిపేట, 14 నవంబర్ (వుదయం ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందే గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీలు అఖిలపక్షం జేఏసీగా ఏర్పడి గత నెల రోజులుగా గ్రామ అభివృద్ధికి గ్రామానికి సంబంధించిన మూడు ప్రధాన రోడ్ల సమస్యలకై, గ్రామ పంచాయతీ సెక్రెటరీ మొదలుకొని ఎంపీడీవో, ఎంఆర్ఓ, ఆర్డిఓ, కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ,జిల్లా ఇంచార్జి, మంత్రులను, ఇతర ప్రజాప్రతినిధులను కలిసి రోడ్ల దుస్థితి, గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది. మారుమూల ప్రాంతం అయిన అందే గ్రామం నుండి ఇటు కేంద్రానికి అటు సిద్దిపేట జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన విద్యార్థులు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పలు పత్రికల ద్వారా తెలియజేశారు, నిన్న సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన దిశ ప్రోగ్రాం లో కలెక్టర్ కు, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు దృష్టికి మరోసారి తీసుకెళ్లగా, సదర్ కాంట్రాక్టర్ తో ఫోన్ ద్వారా మాట్లాడి, పనులు వేగవంతం చేయాలని, జిల్లా కలెక్టర్, ఎంపీ రఘునందన్ రావులు సూచించారు. వెంటనే సదర్ కాంట్రాక్టర్ ఈరోజు ప్రోక్లైన్ ను, రోలర్ ను అందె గ్రామానికి పంపించారు. ఈరోజు ఉదయము అందె జేపీసీ సభ్యులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ, కొబ్బరికాయలు కొట్టి రోడ్డు పనులు ప్రారంభం చేశారు. దీనితో పాటు అందె మిరుదొడ్డి పంచాయతీ రోడ్డు ను కూడా పూర్తి చేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమం లో జేపీసీ కన్వీనర్ వారాల రాజు కుమార్, ప్రవీణ్, యాదగిరి, సత్యం, నర్సిములు, లింగం శంకర్, పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలు పరిష్కరించిన కమిషనర్‌కు సన్మానం



**జిన్నారం నవంబర్ 14(వుదయం ప్రతినిధి)** బొల్లారం మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు బీసీ కాలనీకి చెందిన కాలనీ ప్రజలు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కిషన్ను కలిసి ఘనంగా సన్మానించారు. గత కొన్ని ఏళ్లుగా కాలనీలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం చూపిన చొరవను ప్రశంసిస్తూ కాలనీ ప్రస్తుత అధ్యక్షులు మాజీ అధ్యక్షులు స్థానికులతో కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా సహకరించిన యంత్రంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ కాలనీ అధ్యక్షులు ప్రజలు పాల్గొన్నారు.

# రవితేజ హై స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

**నారాయణపేట నవంబర్ 14( వుదయం ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని రవితేజ హై స్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి వింధ్య నాయక్ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు దేవుడిచ్చిన గొప్ప బహుమతి, వారిని ప్రేమతో చూసుకోవాలన్నారు. సుసంపన్నమైన దేశం కోసం సిద్ధమవుతున్న, నేటి ఆణిముత్యాలే రేపటి జాతి రత్నాలు పిల్లలు, దేవుడు ఒక్కటే పిల్లల చిరునవ్వు లో దేవుడిని చూస్తామన్నారు. అనంతరం న్యాయ విజ్ఞానం పై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్



కే.లక్ష్మిపతి గౌడ్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ జాతీయ న్యాయ సేవలు దేశంలోని పౌరులకు లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టంలోని వివిధ నిబంధనల గురించి అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 15100 టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ రాజ్యాంగంలోని హక్కులు , చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రవితేజ స్కూల్ ప్రిన్సిపాల్ వి.యాదయ్య చెట్టి, బాలస్వామి హెడ్ కానిస్టేబుల్, రూపిక, షాలిని పర లీగల్ వాలంటీర్స్ అండ్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రవితేజ హై స్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు

**నారాయణపేట నవంబర్ 14( వుదయం ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని రవితేజ హై స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి వింధ్య నాయక్ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు దేవుడిచ్చిన గొప్ప బహుమతి, వారిని ప్రేమతో చూసుకోవాలన్నారు. సుసంపన్నమైన దేశం కోసం సిద్ధమవుతున్న, నేటి ఆణిముత్యాలే రేపటి జాతి రత్నాలు పిల్లలు, దేవుడు ఒక్కటే పిల్లల చిరునవ్వులో దేవుడిని చూస్తామన్నారు. అనంతరం న్యాయ విజ్ఞానం పై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సెకౌన్సెల్ కే.లక్ష్మిపతిగౌడ్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ జాతీయ న్యాయ సేవలు దేశంలోని పౌరులకు లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టంలోని వివిధ నిబంధనల గురించి అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం...




**మెట్ పల్లి నవంబర్ 14 (వుదయం విలేఖరి)** మెట్పల్లి పట్టణంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుతు నారాయణ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా మాజీ ఎంపీటీసీ సింగారపు అశోక్ ఎండి జాఫర్ తోగిటి నాగరాజు శంకర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం...

-పీసీసీ సభ్యులు రఘునాథ్ రెడ్డి
-జిల్లా అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్



**రామకృష్ణాపూర్/నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతోనే జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నిక ఫలితమని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పీసీసీ సభ్యులు రఘునాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్ లు అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందిన సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, మాజీ వైస్ చైర్మన్ విద్యా సాగర్ రెడ్డి, సురేష్,కనకరాజు, లాడెన్, కుర్మ సురేందర్, సంఘ రవి, రాజేష్,బొద్దుల ప్రేమ్ సాగర్, పుష్ప, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రామకృష్ణ, రామ్ సాయి, రవీందర్, సిద్ధూ, అనిల్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**లక్షెట్టిపేట, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):** మున్సిపాలిటీలోని ఉత్కూర్లో నివాసం ఉండే రాజస్థాన్ కు చెందిన చరణ్ మోతిలాల్ ( 36) అనే వ్యక్తి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ గోపతి సురేష్ శుక్రవారం సాయంత్రం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు రాజస్థాన్ నుండి లక్షెట్టిపేటకు 15 సంవత్సరాల క్రితం వలస వచ్చి వినాయకుల విగ్రహాలు తయారు చేస్తున్నాడన్నారు. వినాయక చవితి రోజు భార్యతో గొడవ పడగా, మృతుని భార్య ముగ్గురు పిల్లల్ని తీసుకొని రాజస్థాన్ లోని తల్లి ఇంటికి వెళ్ళిపోయింది. అప్పటినుంచి మృతుడు బాధ పడుతూ ఉండేవాడు. భార్యకు ఫోన్ చేసి రావాలని ఎంత చెప్పినా తను రాకపోవడంతో మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడన్నారు. మృతుని తమ్ముడు చరణ్ బికారాం ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సుధాకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపు



లక్ష్మీ ఆంజనేయ ఫంక్షన్ హాల్ ఓనర్ ఆంజనేయులు

**ఖానాపురం, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):** మండలంలోని ధర్మరావుపేట గ్రామ హై స్కూల్ లోని పదవ తరగతి విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా లక్ష్మి ఆంజనేయ ఫంక్షన్ హాల్ యజమాని మాజీ పంచాయతీ కార్యదర్శి జంపుల ఆంజనేయులు విద్యార్థులకు పరీక్ష ఫీజును చెల్లించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్పిలు. విద్యార్థులు, గ్రామస్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన అజీజ్...



**మెట్ పల్లి నవంబర్ 14 (వుదయం విలేఖరి)** పుట్టినరోజు అంటే విందులు వినోదాలు కేక్ కటింగ్ లు కాకుండా తన పుట్టినరోజు ఏదో ఒక సహాయ కార్యక్రమం చేయాలనుకున్నాడు తాను వికలాంగుడు అయినా కూడా సమాజంలో రక్తదానం పట్ల అపోహాలు వదలాలని అనుకున్నాడు జగిత్యాల దివ్యాంగుల పట్టభద్రుడు సంఘం అధ్యక్షులు జిల్లా ఉన్నతస్థాయి వికలాంగుల కమిటీ సభ్యులు అబ్దుల్ అజీజ్ తన పుట్టినరోజు సందర్భంగా సమాజానికి తన వంతు బాధ్యతను గుర్తు చేస్తూ అత్యవసర సమయంలో తన రక్తం ఎవరికో ఒకరికి ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు అవయవాలు అన్ని సరిగా ఉండి కూడా రక్తదానం చేయడం వల్ల ఏదో జరుగుతుందని అపోహాలు వదిలి ప్రతి ఒక్క యువకుడు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు ఇట్టి రక్తదానంలో అబ్దుల్ అజీజ్ తో పాటు కూతురు కూడా పాల్గొనడం ఒక సంతోషకరమైన విషయం పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన అబ్దుల్ అజీజ్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్ యువజన సంఘాల సభ్యులు అభినందించారు.

## భారత్ తొలి ప్రధానమంత్రి నెహ్రూ జయంతి వేడుకలు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



**సిద్ధిపేటబీ 14 నవంబర్ (వుదయం ప్రతినిధి)** దేశ అభివృద్ధే లక్ష్యంగా కృషిచేసిన మహోన్నతుడు దివంగత నాయకుడు మాజీ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు అన్నారు. సిద్ధిపేటలో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పట్టణంలోని నెహ్రూ పార్కు వద్ద ఉన్న నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ భారత దేశ తొలి ప్రధానిగా సంక్షోభ సమయంలో దేశాన్ని కలిసికట్టుగా ఉంచి సమర్థంగా నడిపించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన తిరుగులేని నాయకుడు నెహ్రూ అని అన్నారు. నవనిర్మాణ జాతికి మార్గదర్శిగా భారత ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించి వ్యవసాయ రంగాన్ని భారతదేశ అభివృద్ధి కేరాఫ్ గా మార్చి, దివాలా తీసిన ఆర్థిక వ్యవస్థను చక్కబెట్టారు అని అన్నారు. ప్రతి సంవత్సరం జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజునే నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా అత్యంత సంతోషంగా ఓ వేడుకలా జరుపుకుంటాం అని అన్నారు. నెహ్రూ సూచించిన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన భాద్యత అందరిపై ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి మార్గ సతీష్ గౌడ్ సఖి ఆనంద్ గయాజుద్దీన్ కవిత స్రవంతి రజిని సన తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో బిజెపి జయకేతనం..



**కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)** బీహార్ రాష్ట్ర ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ సూచనల మేరకు పట్టణ శాఖ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్ చేట్లపెల్లి సాగర్ జిల్లా నాయకులు సుదవేణి మహేష్ చిరుమల ధనంజయ్ మాడవేణి నరేష్ పోతుగంటి శ్రీనివాస్ అక్కినపల్లి వెంకటరమణ గిన్నెల శ్రీకాంత్ తోట రాజేష్ ఒళ్లోజి నగేష్ సడిగే మహేష్ ఉప్పులూటి రాఘవులు ఎల్లాల నారాయణరెడ్డి ముల్క ఆంజనేయులు దామ శ్రావణ్ తైదాల ప్రశాంత్ పాతర్ల శంకర్ గోనే సాయి బిజెపి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి పిల్లలే రేపటి పౌరులు.. జిల్లా కలెక్టర్



**నారాయణపేట నవంబర్ 14( వుదయం ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిమళపురంలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారత ప్రథమ ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులు అని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలలో కూడా ముందుండాలని సూచించారు. చదువు ద్వారా ఏదైనా సాధించడం సాధ్యమని, చదువు చాలా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో మిడ్-ఇయర్ షోకేస్‌ను నిర్వహించారు. విద్యార్థులు ఈ కార్యకలాపాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించగా, కలెక్టర్ వారు ఈ ప్రదర్శనలను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అలో కిట్ ఫౌండేషన్ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయంతో బొల్లారంలో సంబరాలు



**జిన్నారం నవంబర్ 14(వుదయం ప్రతినిధి)** జూబ్లీహిల్స్ సూపర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించడంపై బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక మహాత్మా గాంధీ చౌరస్తాలో పార్టీ జెండాలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి ప్రతి ఒక్కరికి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు 6 గ్యారంటీలు నవీన్ యాదవ్ విజయానికి ముఖ్య భూమిక పోషించాయని మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిభ విద్యానికేతన్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**జిన్నారం నవంబర్ 14(వుదయం ప్రతినిధి)** మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో శుక్రవారం ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను విద్యార్థులు అధ్యాపక బృందం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ సృజనాత్మకత పరిశీలన అభ్యసన ప్రక్రియలతో విద్యార్థులు అన్ని రంగాలలో అత్యుత్తమ ప్రతిభను చాటుతుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక క్రీడా కార్యక్రమాలు సాంస్కృతి కార్యక్రమాలతో పలువురు విద్యార్థులు విశేషంగా తమ ప్రతిభ పాటవాలు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నెహ్రూ జయంతి వేడుకలు...

## –చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పన్నాల అంజిరెడ్డి



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) భారత దేశ మొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శుక్రవారం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమారలు వేసి నివాళు లర్పించారు అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మాట్లాడుతూ 14 నవంబర్ 1889 ప్రయాగ్ రాజ్ లో జన్మించారని భారత దేశ తొలి ప్రధాని భారత స్వాతంత్ర పోరాట నాయకులు పండిత్ జీగా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత పండితుడు చరిత్రకారుడు కూడా భారత రాజకీయాలలో శక్తివంతమైన నెహ్రూ గాంధీ కుటుంబానికి ఈయనే మూల పురుషుడని అన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత నెహ్రూ విమర్శకుల ప్రశంసలు పొంది ట్రిస్ట్ విత్ డెస్టిని ప్రసంగం చేశారు ఆయన భారత దేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారత జెండాను ఎగరవేశారు 1950 జనవరి 26న భారతదేశ కామన్వెల్త్ దేశాలలో గణతంత్ర రాజ్యాంగం మారినప్పుడు నెహ్రూ భారత దేశ గణతంత్ర రాజ్యానికి మొదట ప్రధానమంత్రి అయ్యారు ఆయన ప్రతిష్టాత్మకమైన ఆర్థిక సామాజిక రాజకీయ సంస్కరణల కార్యక్రమాన్ని ప్రారంభించారు నెహ్రూ బహుళ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించారు విదేశాంగ వ్యవహారాల్లో ఆయన నామ్ అసైన్డ్ మూవ్ వెంట్ స్థాపనకు నాయకత్వం వహించారని ఇది శీతల యుద్ధం యొక్క రెండవ ప్రధాన సైతాంతిక కూటములలో ప్రభుత్వాన్ని కోరుకొని దేశాల సమూహం నెహ్రూ నాయకత్వంలో కాంగ్రెస్ జాతీయ రాష్ట్ర స్థాయి రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించిందని 1951 1957 1962 లో ఎన్నికలలో గెలిచింది ఆయన 1964 లో గుండెపోటుతో పదవిలో ఉన్నప్పుడు మరణించారు ఆయన పుట్టిన రోజును భారతదేశంలో బాలల దినోత్సవం జరుపుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ డైరెక్టర్లు బొల్లె నర్సయ్య శ్రీరాముల అమరేందర్ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి మండల కాంగ్రెస్ నాయకులు దోడ రంజిత్ రెడ్డి మరిపెల్లి జనార్దన్ ఏనుగు రకేష్ రెడ్డి ఎండీ రహీం నవీన్ రెడ్డి రసూల్ అనంత్ రెడ్డి పల్లపు అశోక్ తొట్ల మహేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

## - కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి
## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్







కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు శుక్రవారం మెట్ పల్లి మండలంలోని ఆత్మ నగర్ ఆత్మకూరు జగ్గసాగర్ ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్క పేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని తేమశాతం 17 శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ బి సత్యప్రసాద్ నిర్వాహకులను ఆదేశించారు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని రైతులకు 24/48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ తూకం యంత్రాలు ప్యాడి క్లీనర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉండాలని నిర్వాహకులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా వాహనాల నుండి అన్ లోడింగ్ అయ్యేలా చూడాలని హమాలీల సమస్య లేకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలన్నారు గ్రేడ్ ఏ రకానికి 2389 రూపాయలు సాధారణ రకానికి 2369 రూపాయలు సన్న రకం ధాన్యానికి క్వింటాలు కు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని రైతులకు తెలిపారు అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శించి సెంటర్ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు జరుగగకుండా కొనుగోలు సజావుగా జరిగే విదంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వెంటనే నిర్వాహకులకు రైతు వివరాలు అందించాలని తెలిపారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ డిఆర్డిఓ రఘువరన్ ఎమ్మార్వోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణ కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

## –ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి
## –జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్






కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ కేసుల ఛేదన ప్రజా భద్రత పరిరక్షణ లో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు ప్రతి పట్టణం ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్ధవంతంగా మారుతుందన్నారు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన 123 నూతన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణకు నేరాలను అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని ప్రతి వీధి ప్రతి మూలలా కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోందన్నారు సీసీ కెమెరాలు లేకపోయి ఉంటే కేసులు ఛేదించడంలో ఆలస్యం జరిగేది కానీ ఇప్పుడు వాటి సహాయంతో విచారణ చాలా వేగంగా జరుగుతోందన్నారు ఇప్పటికే జగిత్యాల మెట్ పల్లి ధర్మపురి శుక్రవారం కోరుట్ల లో పెద్ద మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు చోరీలు గొడవలు రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టులు చేయగలిగిన అనేక ఉదాహరణలు ఉన్నాయన్నారు కెమెరాలు పోలీసుల మూడో నేత్రం అని ఏ సమయంలోనైనా ఏ చోటైనా నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పని చేస్తాయని ఇవి ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉందని పేర్కొన్నారు ప్రజలు తమ ఇళ్లకు వ్యాపార సంస్థలకు అపార్ట్మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తి గత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని సూచించారు ప్రత్యేకంగా ప్రధాన రహదారులు క్రాస్ రోడ్లు బిజీ సెంటర్లు మార్కెట్ ఏరియాల్లో కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరం అని తెలిపారు కొత్తగా కోరుట్ల లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక డాక్టర్లు ప్రజాప్రతినిధులు వ్యాపారవేత్తలు ఇతర సంస్థల ప్రతినిధులను ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు ఈ వ్యవస్థ ప్రజల సహకారం లేకుండా చేయడం చాలా కష్టం అని మీరు చూపిన చొరవ అభినందనీయం అని ఇదే స్ఫూర్తితో కోరుట్ల పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ లు చిరంజీవి రామచంద్రం స్థానిక డాక్టర్లు విద్యావేత్తలు ప్రజాప్రతినిధులు వ్యాపారవేత్తలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతు మార్కెట్ వల్ల ఇబ్బందులు

## –రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు ఇబ్బందిగా మారిన రోడ్లు
## –రైతు బజార్ ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలి
## –జిల్లా కలెక్టర్కు లేఖ రాసిన 35 వ వార్డు మాజీ కౌన్సిలర్ హానుమాండ్ల జయశ్రీ



జగిత్యాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో రైతు మార్కెట్ గా పిలువబడే గతంలో రైతు బజారు ను కరోనా తదనంతరం జనాభా ప్రాతిపదికగా తీసుకొని మార్కెట్లు లేవని ఒక్కటే మార్కెట్ ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బంది అవుతుందని పాలకవర్గం ఎమ్మెల్యే చొరవ తీసుకొని రైతు బజార్ ను మార్కెట్ కమిటీ నుండి విడుదల చేయించి రైతు మార్కెట్లో మార్పులు చేస్తూ తిరిగి అక్కడే కూరగాయల మార్కెట్ ను వినియోగంలోకి తీసుకురావడంతో అక్కడ చుట్టుపక్కల నివసించే ప్రజలు చాలా సంతోషపడ్డారు కానీ అది కొద్ది రోజులకే శాపంగా మారిన పరిస్థితి ఎందుకంటే ఎంతో ఉత్సాహంగా ఏర్పాటు చేసిన మార్కెట్ ను మున్సిపాలిటీ పూర్తి స్థాయి వినియోగంలోకి తెచ్చే విధంగా ఏర్పాటు చేయకపోవడంతో కేవలం హోల్ సెల్ అమ్మకం దారులు లోపల కూర్చోవడం రైతులు ఇతర చిరు వ్యాపారాలు చేసుకుని అమ్ముకునే వారు రైతులకు సరైన స్థలం చూపించకపోవడంతో వీళ్ళందరూ రోడ్డుకు ఇరువైపులా రైతు బజార్ నుండి రామా థియేటర్ చౌరస్తా వరకు మరో ప్రక్క రైతు బజార్ నుండి స్టేడియం ముందు గల రోడ్డుకు ఇరువైపులా కూర్చొని అమ్మకాలు చేయడం వల్ల ఒక టూ వీలర్ పోలేని పరిస్థితి అక్కడ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమయ్యాయి రైతు బజార్ చుట్టూ ప్రక్కల చాలా ఆసుపత్రిలు ఉన్నాయి అక్కడికి అంబులెన్స్ కానీ కారు కానీ పోలేని పరిస్థితి ఒక సందర్భంలో అత్యవసర ఎమర్జెన్సీ పేషెంట్ ను తరలించే సందర్భంలో వాహనం ముందుకు వెళ్లలేని పరిస్థితులలో పేషెంట్ అంబులెన్స్ లోనే చనిపోయిన పరిస్థితి మున్సిపాలిటీ వారు లక్షలు వెచ్చించి ఫిష్ మార్కెట్ మటన్ మార్కెట్లను నిర్మించారు కానీ వాటిని వినియోగంలోకి తీసుకురావడంలో విఫలమయ్యారు అక్కడ బండ్ల పార్కింగ్ స్థలంగా మారి లక్షలదనం వృధా అయ్యింది ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మార్కెట్ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రోడ్డుపైన కూరగాయలు చేపలు మటన్ మార్కెట్లు ఉండకుండా రోడ్డు మీద కూర్చోకుండా చూడాలని అక్కడ ఉన్న చుట్టుప్రక్కల ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు గతంలో ఈ విషయాన్ని ప్రజావాణిలో అక్కడ చుట్టు ప్రక్కల ఉన్న ప్రాంత ప్రజలు దరఖాస్తు ఇచ్చిన ఇప్పటి వరకు మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఈ మార్కెట్ ఏర్పాటు చేయడంతో అక్కడున్న ప్రజలు ఆస్తుల విలువలు రెట్టింపు అవుతాయని భావించిన వారికి నేడు ఆ మార్కెట్ శాతంగా మారి వారి ఆస్తుల విలువలు తగ్గిపోయి అవసరానికి అమ్ముకుందామంటే సరైన రేటు కూడా రాని పరిస్థితి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులకు ఆదేశాలిచ్చి వెన్ను వెంటనే చర్యలు తీసుకుని మార్కెట్ రైతు పూర్తిస్థాయి వినియోగంలోకి తెచ్చి అక్కడే అంటే లోపలనే రైతులు అమ్మకందారులు అందరు కూర్చోనే విధంగా ఏర్పాటు చేయాలని రోడ్డుపైన ఎవరు కూర్చోకుండా చర్యలు తీసుకోవాలని చేపల మార్కెట్లు కూడా పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు బజార్ మార్కెట్ చుట్టూ నివసించే ప్రజలందరి పక్షాన జిల్లా కలెక్టర్ కు లేఖ రాసినట్లు 35వ వార్డు మాజీ కౌన్సిలర్ హానుమాండ్ల జయశ్రీ తెలిపారు

# కేరళ హైస్కూల్లో అట్టహాసంగా బాలల దినోత్సవ వేడుకలు







కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పాఠశాల 28వ వార్షికోత్సవం సందర్భంగా సెలిన్ భారీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులందరికీ చిత్రలేఖనం పోస్టల్ మేకింగ్ కథలు చెప్పడం పాటలు నృత్య పోటీలు నిర్వహించారు ఇట్టి పోటీలలో గెలుపొందిన వారికి పాఠశాల కరస్పాండెంట్ ఎంఎ భారీ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ మాట్లాడుతూ మన దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా మన దేశమంతా ఈ బాలల దినోత్సవం జరుపుకుంటామని బాలల దినోత్సవ వేడుకలు జరుపుకోవడం వెనుక గల కారణం గొప్పదనం ను పిల్లలకు చెబుతూ పిల్లలందరూ రాబోయే తరానికి కాబోయే భావి భారత నిర్మాతలుగా మారాలని సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ ప్రిన్సిపాల్ సెల్లింగ్ భారీ చైర్మన్ ఎంఎ హది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం

- ♦ అంబరాన్నంటిన సంబరాలు
- ♦ కోరుట్లలో టపాసులు పేల్చే సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నేతలు



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సమీప భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత పై 24 వేల 729 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంపై కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పన్నాల అంజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం జరిగిందన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇలానే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొల్లె నర్సయ్య శ్రీరాముల అమరేందర్ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఆర్ అక్బర్ మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి మండల కాంగ్రెస్ నాయకులు దోడ రంజిత్ రెడ్డి మరిపెల్లి జనార్దన్ ఏనుగు రాకేష్ రెడ్డి ఎండీ రహీం పసుల కృష్ణ ప్రసాద్ నవీన్ రెడ్డి రసూల్ అనంత్ రెడ్డి పల్లపు అశోక్ అయిండ్ల గణేష్ మోహన్ రెడ్డి తొట్ల మహేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వార్షిక తనిఖీలు భాగంగా మెట్పల్లి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం సుదర్శన తనిఖీ

## –జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



మెట్ పల్లి నవంబర్ 14 (వుదయం విలేఖరి) వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం మెట్పల్లి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిసరాలను తనిఖీ చేసిన జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ డి.ఎస్.పి కార్యాలయానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ బుక్ క్రైమ్ రికార్డులు రిజిస్టర్లను పరిశీలించారు సబ్ డివిజన్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైల్స్ ను పరిశీలించారు గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్ష పడేవిధంగా పాలిటి ఇన్వెస్టేషన్ ఉండాలని సూచించారు ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు 5ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైల్ సక్రమమైన పద్ధతిలో ఉంచాలని 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్ల ద్వారా చర్యలు తీసుకోవాలని డిఎస్పి రాములు కు సూచించారు తరచూ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తనిఖీ చేయాలని సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు పరిధిలోని రౌడీ షీటర్లు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిగా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు గంజాయి రవాణా విక్రయ చేసే వారిపై నిఘా ఏర్పాటు చేసి తరచు తనిఖీలు నిర్వహించి గంజాయి సమూలంగా రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సిరికొండ సహకార శాఖ సహకారంతో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యాన అధికారి శ్యాం ప్రసాద్ విచ్చేసి మాట్లాడుతూ ఆయిల్ ఫాం సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని దీనికి ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సాహకాలు అందిస్తుందని ఒక ఆయిల్ ఫామ్ మొక్క ఖరీదు 213 రూపాయలు ఉంటుంది సబ్సిడీ పోను రైతులకు 20 రూపాయలకే చెల్లిస్తే సరిపోతుందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అలాగే ఆయిల్ ఫామ్ పెట్టిన రైతులకు పెట్టుబడి సహాయ కింద ఎకరాకు 4200 చొప్పున నాలుగు సంవత్సరాల వరకు సబ్సిడీ డబ్బులు రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు ఈ పంటకి చీడపీడల సమస్య చాలా తక్కువ అని వడగండ్ల వానకి ఎటువంటి నష్టం ఉండదని కోతుల సమస్య కూడా ఈ పంటకు ఉండదని ఆయిల్ ఫామ్ లో అంతర పంటలైన కోకో వక్క వంటి పంటలు పెట్టుకోవడం వల్ల ఒకే భూమిలో అధిక ఆదాయం పొందవచ్చునని రైతులు ఆయిల్ సాగుకు ముందుకు రావాలని కోరారు సాంప్రదాయ పంటల సాగుకు బదులుగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి అధిక లాభాలు పొందవలసిందిగా కోరుతూ ఉద్యాన శాఖకి వెంటనే దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్ తహసిల్దార్ వినోద్ లోహియా మేనేజర్ విజయ భరత్ సీనియర్ ఇన్స్పెక్టర్ నిజామోద్దీన్ హెచ్ ఇ ఓ అన్వేష్ డిగ్నిటీ డిసిఓ దేవేందర్ పేస్ సీఈవో రాంప్రసాద్ ప్యాక్స్ వైస్ చైర్మన్ నరేష్ రైతులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఎన్నికలపై సంబరాలు...

**మెట్పల్లిలో అంబరాన్నంటిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు...**



మెట్ పల్లి నవంబర్ 14 (వుదయం విలేఖరి) కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం పట్ల మెట్పల్లి పట్టణ పాత బస్టాండ్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి మాజీ కౌన్సిలర్లు యామ రాజయ్య ఎండి షాకీర్ కొమిరెడ్డి లింగారెడ్డి పూదరి నర్సాగౌడ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయని సురేష్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జట్టి లక్ష్మణ్, పుల్లూరు వెంకటేష్ నాయకులు నరేష్ బుర్ర మహేందర్ కంబ సురేష్ రాజగోపాల్ జాకీర్ షకిల్ బర్ల సురేష్ బొడ్ల ఆనంద్ కంభం నాగరాజు బాలరాజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గెలుపుకు నిదర్శనం...

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సంబరాలను కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపాన గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం కార్గిల్ చౌరస్తా వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వెంకటేశ్వర దేవాలయం వద్ద గల నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి ఒక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఉప ఎన్నికల్లో గడపగడపకు తీసుకెళ్లడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన జూబ్లీహిల్స్ ప్రజలు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను 24 వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు ప్రారంభం...

**స్థానిక సంస్థల అదన కలెక్టర్ బి రాజా గౌడ్**



జగిత్యాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) 52వ జాతీయ గ్రంథాల వారోత్సవాలను శుక్రవారం అదన కలెక్టర్ స్థానిక సంస్థల బి రాజా గౌడ్ పర్సని ఇంచార్జ్ జిల్లా గ్రంథాలయ సంస్థ జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు స్థానిక వయోజన విద్య ఎస్ఓ శ్రీనివాస్ జమున తరంగిణి అనిత సరోజిని చందన వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గ్రంథాలయ పుస్తక పఠనంపై అవగాహన చేసి న్యాయ నిర్ణీతలు గా వ్యవహరించారు ఇట్టి కార్యక్రమానికి స్థానిక పాఠకులు వివిధ పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యోగులు శకుంతల మోహన్ రెడ్డి జై వసంత్ బి కవిత కే కవిత ఏ స్వరూప అనిల్ కుమార్ రాజు స్వామి కృష్ణ విజయ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ రుణాలపై అవగాహన...



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో మెట్పల్లి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవసాయ రుణ శిబిరం నిర్వహించారు ఇట్టి శిబిరంలో రైతులకు అవసరమైన పలు రకాల రుణాలను తక్కువ వడ్డీ రేటుతో అందించే కార్యక్రమాన్ని బ్యాంకు మేనేజర్ చేపట్టారు అనంతరం బ్రాంచ్ మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ శిబిరంలో ముఖ్యంగా ఎస్ హెచ్ జి (స్వయం సహాయక సంఘాల) రుణాలు వ్యవసాయ బంగారు రుణాలు పంట రుణాలు కోళ్ల పాల ఉత్పత్తి అలాగే హార్వెస్టర్స్ రుణాల మంజూరు చేపడుతున్నట్లు బ్రాంచ్ అధికారులు తెలిపారు రైతు సోదరులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తాము సాగు చేసుకుంటున్న పంటలు పశుపోషణ పరిశ్రమలు అభివృద్ధి చేసుకునేందుకు ఇట్టి శిబిరంలో అన్ని రకాల వ్యవసాయ రుణాలు పంట రుణాలు పౌల్ట్రీ పరిశ్రమ కోసం రుణాలు గ్రామీణ గిడ్డంగులు విత్తన ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల రుణాలు రైస్ మిల్లులు కోల్డ్ స్టోరేజ్ రుణాలు అన్ని ప్రభుత్వ ప్రయోజిత పథకాలు గురించి అవగాహన శ్రీకృతి కల్పించబడుతుందన్నారు అర్హత కలిగిన లబ్ధిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మహేందర్ బ్యాంకు సిబ్బంది గ్రామ మాజీ సర్పంచ్ తుకారాం గౌడ్ లింబాద్రి సురేష్ మారుతి గ్రామ వ్యవసాయదారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డిప్యూటీ సెక్రటరీ...



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలను శుక్రవారం ఇంటర్మీడియట్ డిప్యూటీ సెక్రటరీ సుందర్ రాఘవ తనిఖీ చేశారు బోర్డు సెక్రటరీ ఆదేశాల మేరకు కళాశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను కళాశాల రికార్డులను పరిశీలించారు విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేసి ఫలితాలు పెంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌసూర్ రెహ్మాన్ ఎన్ఎస్ఎస్ పిఓ గంగాధర్ అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్ నటరాజ్ హబీబ్ శ్రీనివాస్ సంజీవ్ మోహిజోద్దీన్ డింగరి ప్రశాంత్ రాజు వంశీ శిరీష్ రెహమత్ అలీ షేక్ ఫాతిమా ఇత్తే షాముద్దీన్ మోహిద్ జయదేవ సంధ్య స్వరూప రాజశేఖర్ ప్రదేశ్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు

# మెగా జాబ్ మేళా మెగా విజయవంతం...



జగిత్యాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ సహకారంతో ప్రముఖ మొబైల్ ఫోన్ విడి భాగాల తయారీ కంపెనీ ఫాక్స్ కాన్ కంపెనీ లో బ్లూ ఓషన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ కంపెనీ జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో దాదాపు 1000 మంది మహిళా నిరుద్యోగులు పాల్గొనగా దాదాపు 350 మంది ఫాక్స్ కాన్ కంపెనీ లో ఉద్యోగాలు పొందారని నిర్వాహకులు తెలిపారు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ సోమవారం నియామక పత్రాలు తీసుకొని విధుల్లో చేరడానికి జగిత్యాల నుండి బస్సులను ప్రారంభిస్తారని తెలిపారు ఉద్యోగాలు సాధించిన మహిళా నిరుద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఈ ఉద్యోగం కొండంత అండ అని వారు అన్నారు కంపెనీకి సెలెక్ట్ అయిన నిరోగ్యోగులతో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ చరవాని ద్వారా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫాక్స్ కాన్ ఆఫీస్ ఇంచార్జ్ వీర మహేష్ కుమార్ కో ఆర్డినేటర్ సదా శివ రెడ్డి రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి నాయకులు శ్రీనివాస్ మల్లేష్ మహేంద్ర బాబు డాక్టర్ రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణ పారదర్శకత దిశగా సహకార సంఘాలు...



జగిత్యాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా సహకార సంఘాలు సంపూర్ణ పారదర్శకత దిశగా అభివృద్ధి చేస్తున్నామని జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ పేర్కొన్నారు 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఆయన శుక్రవారం గొల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పాక్స్ లను పూర్తిగా కంప్యూటరైజ్ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు భవిష్యత్ లో సహకార రంగాన్ని పూర్తి స్థాయి పారదర్శకత రంగం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు జగిత్యాల జిల్లాలో ప్రస్తుతమున్నా 51 పీఏసీఎస్ లకు అదనంగా కొత్త సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ ఆర్గనైజేషన్ ల కింద జిల్లాలో 16 సహకార సంఘాలను అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు నాగ సంకీర్త్ మహేష్ శ్రీనివాస్ పాక్స్ సిబ్బంది రామ్ సుధాకర్ రావు మధుకర్ పవన్ శైలజ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి...

**అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థల) రాజా గౌడ్**





జగిత్యాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో జిల్లాలోని నియోజకవర్గం ప్రత్యేక అధికారులు మండల స్పెషల్ అధికారులు ఎంపీడీవోలు మున్సిపల్ అధికారులు ఏఈ లు డి ఈ లు క్లస్టర్ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పెంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ అధికారులను ఆదేశించారు అనంతరం అదనపు కలెక్టర్ రాజా గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ చేయాలని తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించుకునే ప్రతి ఇంటికి 100శాతం సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల కొరకై ఉచితంగా ఇసుక లభిస్తుందని జగిత్యాల ప్రాంతంలో కొత్తగా ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని లబ్ధిదారులకు తెలియజేయాలనీ కోరా ఇటుక కంకర బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని జిల్లా అదన కలెక్టర్ బి రాజా గౌడ్ అధికారులను ఆదేశించారు ఇచ్చిన గడువు లోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం పెంచే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు ఇట్టి విషయాన్ని తెలియజేయాలని నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీ లు కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు ముందుకు రాని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన కొత్త వారిని ఎంపిక చేయాలని ఆదేశాలు ఇచ్చారు ఆర్థిక పరమైన సమస్యలుంటే సెర్ప్ మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు మార్కింగ్ బెస్మెంట్ స్లాబ్ లెవెల్ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ విజయోత్సవ సంబరాలు



అందోల్ నవంబర్14 ,(వుదయం ప్రతి నిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని చిల్వర్, అల్లాదుర్గం శుక్రవారం జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ విజయోత్సవ సందర్భంగా అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషా రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రావు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం శేఖర్ పటేల్ మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ మహేష్ కొంక శ్రీశైలం సాయిబాబా సాయిలు బాలరాజ్ బేతయ్య సంజీవరెడ్డి సంగమేశ్వర్ ప్రవీణ్ నర్సింలు సురేష్ గౌడ్ నాగరాజు అంజయ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో సంబరాలు చేసుకున్నారు

# జూబ్లీహిల్స్ ఎన్నికల గెలుపుపై జగిత్యాలలో సంబరాలు



జగిత్యాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అనంతరం మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ దాసరి లావణ్య ప్రవీణ్ దుమాల రాజ్ కుమార్ ఫిరోజ్ బిక్షపతి శరత్ రావు విగ్నేష్ జమీల్ గౌరిశెట్టి హరీష్ సలావుద్దీన్ మున్నా ఫారో జలాని అహమ్మద్ మహేష్ నదీమ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారత ప్రధాని, చాచా నెహ్రూ జయంతి వేడుకలు..




మహబూబ్ నగర్ ,నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): భారత ప్రధాని చాచా నెహ్రూ జయంతి వేడుకలు శుక్రవారం అడ్డాకుల మండలంలోని తిమ్మాయపల్లి పాఠశాలలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు, లక్ష్మయ్య, ఉపాధ్యాయురాలు పి కిరణ్ మై, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. స్కూల్ లో జరిగిన బాలల దినోత్సవంలో పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ తొలి ప్రధాని నెహ్రూ దేశాభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. పిల్లలు అంటే ఎంతో ఇష్టపడే నెహ్రూ దేశాభివృద్ధికి ఎన్నో చట్టాలు తెచ్చారని వివరించారు. పిల్లలకు హక్కులు ఉన్నాయని, చట్టాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని, ఉన్నతంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల , విద్యార్థులు గ్రామస్తులు,పాల్గొన్నారు.

# పట్టుబడిన ఏటీఎం దొంగలు




మహబూబ్ నగర్ నవంబర్ 14( వుదయం ప్రతినిధి) మహబూబ్ నగర్ పట్టణంలో ఏటీఎం సెంటర్ల దగ్గరకు వస్తున్న అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని సులువుగా ఏటీఎం కార్డు మారుస్తూ దొంగతనాలు చేస్తున్న దొంగలను పట్టుకున్నట్లు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి వివరాలు వెల్లడించారు. ఈ నెల 10వ తేదీన వెంకటేశ్వర రెడ్డి న్యూ టౌన్ లోని ఏటీఎం సెంటర్ లో డబ్బులు పోయినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఎస్సై పోలీస్ కానిస్టేబుల్స్ టీమ్ గా ఏర్పడి సీసీ కెమెరాలు ఫుటేజీ పరిశీలించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సన్నీ రాజేష్ అనే ఇద్దరు వ్యక్తులు ఏటీఎం సెంటర్లకు వచ్చే అమాయక ప్రజలను మాయమాటల్లో పెట్టి వారి ఏటీఎం ద్వారా డబ్బులు తీస్తూ వారికి సాయం చేస్తున్నట్లుగానే పిన్ కోడ్ తెలిసిన వెంటనే వారి దగ్గర ఉన్న ఏటీఎం కార్డు ,,డబ్బులు వారికి ఇస్తారని తెలిపారు. వెంటనే మరో ఏటీఎం దగ్గరికి వెళ్లి డబ్బులు డ్రా చేస్తూ దొంగతనాలు చేస్తున్నారని తెలిపారు. కాశ్మీర్ బేకరీ దగ్గర అనుమానాస్పందంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను ప్రశ్నించి పట్టుకోగా అసలు విషయం బయటపడ్డాయని తెలిపారు. పట్టణం మిడ్జిల్ మండలంలో ఇలాంటి దొంగతనాలు చేసినట్లు వింధ్యతలు అన్నారు వారి దగ్గర మొత్తం అన్ని బ్యాంకులకు చెందిన పాత 10 ఏటీఎం కార్డులు ,40 వేల రూపాయలు ,ఒక బుల్లెట్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కోర్టులో ప్రవేశపెట్టి మరింత సమాచారం కోసం ఈ దొంగలను కస్టిలకు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు గుర్తు తెలియని వ్యక్తులకు ఏటీఎం కార్డులు ఇవ్వొద్దని,,ఎవరిపైన అనుమానాలు ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. చాకచక్యంగా దొంగలను పట్టుకున్న పోలీసులకు రివార్డు అందించారు ఈ విలేకరుల సమావేశంలో ఎస్సై తో పాటు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.